# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



ప్రజా ముచ్చట
తెలుగు దిన పత్రిక


విలేకర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు 99086 89674 లో సంప్రదించగలరు



హైదరాబాద్ | మంగళవారం,మే27,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వెల: 1

## దేశంలో 1000 దాటిన కరోనా కేసులు...

- దేశంలో మళ్ళీ పెరుగుతున్న కరోనా కేసులు
- కొత్త వేరియంట్లపై భయం వద్దన్న ఐసీఎంఆర్ డీజీ
- క్యాన్సర్ రోగులు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి

భారతదేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ప్రజల్లో కొంత ఆందోళన నెలకొంది. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక వంటి పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దేశంలో పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటింది. ఈ నేపథ్యంలో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజీవ్ బహల్ కీలకమైన సూచనలు చేశారు. కరోనా కొత్త వేరియంట్ల గురించి ఎక్కువగా భయపడాల్సిన అవసరం లేదని, అయితే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యమని ఆయన నొక్కి చెప్పారు.ప్రస్తుత పరిస్థితిని ప్రభుత్వం మరియు ఇతర సంబంధిత ఏజెన్సీలు నిశితంగా గమనిస్తున్నాయని డాక్టర్ బహల్ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, క్యాన్సర్ రోగులు లేదా రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా మొత్తం 1,009 క్రియాశీల కొవిడ్ కేసులు ఉన్నాయి. గత వారం వ్యవధిలో కొత్తగా 750 మందికి కరోనా సోకినట్లు వెల్లడించింది.



## పేదరిక నిర్మూలన, వికసిత భారత్ నిర్మాణమే మా ధ్యేయం

### దేశ విభజన నాటి నుంచి భారత్‌తో శత్రుత్వమే పాక్ ఏకైక లక్ష్యం

- పహల్గామ్ దాడి తర్వాత 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని వెల్లడి
- దహోద్‌లో రూ.24,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభం
- ఆ ఫొటోలు చూస్తేనే రక్తం మరిగిపోతుంది...
- కొత్త లోకోమోటివ్ ప్లాంట్, రైళ్లను జాతికి అంకితం చేసిన మోదీ
- దేశాభివృద్ధికే ప్రాధాన్యత
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**మే26,**

దేశ విభజన సమయం నుంచి పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వమేనని, అయితే భారతదేశం మాత్రం పేదరిక నిర్మూలన, దేశాభివృద్ధికే ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గుజరాత్‌లోని దహోద్‌లో సోమవారం జరిగిన ఓ సభలో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి అనంతరం భారత సాయుధ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని గుర్తుచేస్తూ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ కఠిన వైఖరిని మరోసారి నొక్కిచెప్పారుఇదే పర్యటనలో భాగంగా రూ.24,000 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు."విభజన తర్వాత, కొత్తగా ఏర్పడిన దేశానికి (పాకిస్థాన్) ఒకే ఒక లక్ష్యం ఉంది... భారతదేశాన్ని ద్వేషించడం, మన పురోగతిని ఆపడానికి ప్రయత్నించడం. కానీ మనకు ఒకే ఒక లక్ష్యం ఉంది... ముందుకు సాగడం, పేదరికాన్ని నిర్మూలించడం, వికసిత భారత్‌ను నిర్మించడం" అని ప్రధాని మోదీ అన్నారు. "

## నైరుతి ఆగమనం...

- మహారాష్ట్రకు ఆరెంజ్ అలర్ట్..
- కర్ణాటకలో విద్యాసంస్థలకు సెలవు
- ఏపీ, తెలంగాణలో రానున్న ఐదు రోజులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు



దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండడంతో పలు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కేరళను తాకిన రుతుపవనాలు ముంబై, పుణె నగరాల్లో సోమవారం నాటికి భారీ వర్షాలకు కారణమయ్యాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పలు రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. మహారాష్ట్ర, కర్ణాటకలో వర్ష బీభత్సం మహారాష్ట్రలోని రాయగడ్, రత్నగిరి, సింధుదుర్గ్ జిల్లాలకు ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ముంబై, థానే, పాల్ఘడ్ తదితర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముంబైలో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ ఉదయం 8:15 గంటల సమయంలో ఐఎండీ విడుదల చేసిన సమాచారం ప్రకారం.. కేరళ, తీరప్రాంత మహారాష్ట్ర (ముంబై సహా), దక్షిణ ఝార?ండ్, ఉత్తర ఉత్తరప్రదేశ్, మేఘాలయ రాష్ట్రాల్లో రాబోయే మూడు గంటల్లో ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ముంబైలో ఉదయం 6 గంటల నుంచి 7 గంటల మధ్య నారీమన్ పాయింట్ ఫైర్ స్టేషన్‌లో 40 మిల్లీమీటర్లు, గ్రాంట్ రోడ్ ఐ హాస్పిటల్‌లో 36 మి.మీ., మెమన్వాడ ఫైర్ స్టేషన్‌లో 35 మి.మీ. వర్షపాతం నమోదైంది. కొలాబా ఫైర్ స్టేషన్ (31 మి.మీ.), సి వార్డ్ ఆఫీస్ (35 మి.మీ.), బైకుల్లా ఫైర్ స్టేషన్ (21 మి.మీ.)లలో కూడా చెప్పుకోదగ్గ వర్షపాతం నమోదైంది.

## కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు..

- అందుబాటులో ఉండాలని రేవంత్‌కు అధిష్ఠానం సూచన
- రాహుల్, ఖర్గేతో భేటీ
- గత రాత్రి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్, మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ
- జిల్లాల వారీగా పేర్లు ఖరారు.. రాహుల్, ఖర్గే ఆమోదమే తరువాయి!




తెలంగాణ కేబినెట్ విస్తరణకు సమయం ఆసన్నమైంది. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే దానిపై తుది నిర్ణయం తీసుకొనేందుకు అందుబాటులో ఉండాలంటూ అధిష్ఠానం పెద్దల నుంచి రేవంత్‌రెడ్డికి సమాచారం అందింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ హైదరాబాద్ తిరిగి చేరుకోవాల్సి ఉండగా, అధిష్ఠానం సూచన మేరకు హస్తినలోనే ఉండిపోయారు. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రేవంత్‌రెడ్డి నేడు భేటీ కానున్నారు.గత రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై కసరత్తు చేసినట్టు తెలిసింది. సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు తెలిసింది. అలాగే, ఎమ్మెల్యేల నుంచి తనకు వచ్చిన వినతులను వేణుగోపాల్ ముందు రేవంత్ పెట్టినట్టు సమాచారం. వీటన్నింటిపై చర్చించి ప్రాథమికంగా మరోసారి పేర్లను ఖరారు చేశారని, అయితే, వీటికి ఖర్గే, రాహుల్ ఆమోదం తప్పనిసరి కావడంతో వారితో భేటీ అయ్యాక మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటిస్తారని తెలిసింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు మంత్రివర్గ విస్తరణ జరగలేదు. దీంతో పలువురు ఎమ్మెల్యేలు పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం కేబినెట్‌లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుత కేబినెట్‌లో ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. మంత్రివర్గ విస్తరణలో ఈ జిల్లాలకు ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు...



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తన సోదరుడు కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయడంపై ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీసులను ఆమె తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆడుతున్న రాజకీయ క్రీడలో భాగంగానే కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు వచ్చాయని అర్థమవుతోందని అన్నారు. తమ పార్టీ నాయకులను లక్ష్యంగా చేసుకుని వరుసగా నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని స్పష్టంగా తెలుస్తోందని ఆమె తన 'ఎక్స్' ఖాతాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, "ప్రభుత్వ వైఫల్యాల నుంచి, ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నోటీసులు ఇచ్చింది.



## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ మృతుల దేహాల అప్పగింతలో జాప్యం..

- మావోయిస్టుల మృతదేహాల కోసం ఐదు రోజులుగా బంధువుల ఎదురుచూపులు
- సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనితకు పౌరహక్కుల నేతల లేఖ

## ఢిల్లీలో వారంలోనే వంద మందికి కొవిడ్ పాజిటివ్

- భారత్‌లో వెయ్యి దాటిన యాక్టివ్ కేసులు
- కేరళలో అత్యధికంగా 430 మందికి, మహారాష్ట్రలో 209 మందికి వైరస్



దేశ రాజధాని ఢిల్లీలో కొవిడ్ మహమ్మారి మరోసారి కలకలం రేపుతోంది. వారం రోజుల్లో నగరంలో వందకు పైగా కొత్త కేసులు నమోదయ్యాయి. 2020 నుంచి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న ఈ వైరస్ మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 1,009కి చేరినట్లు కేంద్ర కొవిడ్–19 సమాచార నివేదిక వెల్లడించింది.

# ప్రజా ముచ్చట దినపత్రిక కథనానికి స్పందన



ప్రజా ముచ్చట

## లింగాలలో పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం..

- రోడ్లపై మురుగు నీరు.. ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం
- పట్టింపులేని అధికారులు, సిబ్బంది

పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, మే 19:మండల పరిధిలోని లింగాల గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. వీధుల్లో మురుగునీరు ప్రవహిస్తుండడంతో స్థానిక ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా మారిన వైనం. ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీ... పట్టించుకోవట్లేదని ప్రజలు ఆందోళన వ... పలుచోట్ల డ్రైనేజీలు శుభ్రం ... మురుగునీరు చేరి తీవ్ర దుర్వా... వర్షాకాలం కావడంతో ఇలా నీ... మారి తమకు ఎక్కడ మలేరి... జ్వరాలు వస్తాయో అని ... గురవుతున్నారు. ప్రత్యేక అధికార... వచ్చి పోతుండడంతో పారిశుద్ధ్యం ... కాలువల పూడికతీత జరగక ప్రజలు ... సర్పంచులు ఉంటే తామవారికి సమ... పరిష్కరించేవారని ఇప్పుడు అధికారులు ఎప్పుడు ... తెలియని పరిస్థితి ఉందని ఉన్న అధికారులు పట్టించుకోవట్లేదు అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రానున్న వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని గ్రామంలో పారిశుద్ధ సమస్యలు లేకుండా చూడాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

వీధుల్లో నిలిచిన మురుగునీరు

చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతోతో నిండిన డ్రైనేజీ

ప్రజా ముచ్చట వార్తకు స్పందన

20 May 2025 - Page 2
https://epaper.prajamuchata.com/



- పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో
- తాత్కాలిక మరమ్మతులకు ఆదేశాలు
- డ్రైనేజ్ నిర్మాణానికి ప్రత్యేక నిధుల కేటాయింపుకు ఉన్నతాధికారులకు నివేదిక:ఎంపిడివో

పెన్ పహాడ్ /ప్రజా ముచ్చట, మే 26:మండలంలోని లింగాల గ్రామంలో ఆరో వార్డు నుండి ప్రధాన ఊరిలోకి వెళ్లే మూలమలపువద్ద సిసి రోడ్డుపై అస్తవ్యస్తంగా మారిన పారిశుద్ధ్యం పై ఈనెల 19న ప్రజా ముచ్చట తెలుగు దినపత్రికలో ప్రచురితమైన

**లింగాలలో పారిశుద్ధ్యం... అస్తవ్యస్తం**

అనే కథనానికి స్పందించిన మండల ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు సోమవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ఈ పారిశుద్ధ్యం ఇలాగే ఉంటే దోమలు వ్యాప్తి చెందడమే కాకుండా స్థానికంగా నివసించే ప్రజలకు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని దీనికి ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి జానయ్యకు సూచించారు. ఇక్కడ నిలిచిపోతున్న నీరు బయటికి వెళ్లే దారి లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంపీడీవో దృష్టికి కార్యదర్శి తీసుకురావడంతో పాటు స్థానిక ప్రజలు గత ప్రభుత్వ హయంలో 10 లక్షల వ్యయంతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు గాని ఈ డ్రైనేజీ ద్వారా నీరు ఎటు పోకుండా ఇబ్బంది అవుతుందని చుట్టుపక్కల ప్రజలు తెలపడంతో సమీప గృహాల ప్రజలు వారి ఇంటిలో నుండి నీరు బయటకు రాకుండా ఇంకుడు గుంతలను తీసుకొని గ్రామపంచాయతీకి సహకరించాలని తెలిపారు. సహకరించని వారికి గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు అందించాలని అప్పటికి సహకరించకపోతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పాత డ్రైనేజీ ని కలుపుతూ ఊరు చివరి వరకు మరో డ్రైనేజీ నిర్మాణానికి నిధుల కేటాయింపుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని, దీంతో పారిశుద్ధ్యని నివారించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చెరుకుపల్లి జానయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది నారాయణ, శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# "ఆధార్" కష్టాలు




పెన్ పహాడ్/ప్రజా ముచ్చట, మే 26:మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. కొత్తగా ఆధార్ కార్డు దరఖాస్తు చేయాలన్నా, ఆధార్ లో తప్పొప్పులు, చిరునామాలు సరి చేసుకోవాలన్నా సూర్యాపేటకు వెళ్లక తప్పడం లేదు. పిఎం కిసాన్ అప్డేట్ , మొబైల్ లింక్ తప్పనిసరి అని అధికారులు చెప్పడంతో ఆధార్ సెంటర్ల వైపు ప్రజలు, రైతులు పరుగులు పెడుతున్నారు . గతంలో మండల కేంద్రంలోని మీ సేవలో ఆధార్ సేవలు అందించారు. ఏం జరిగిందో ఏమో కానీ సెంటర్ తీసేయడంతో ఆధార్ సేవల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండల వాసులు వాపోతున్నారు. మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో సూర్యాపేటలో ఉన్న పలు ఆధార్ సెంటర్ లకు వెళ్తున్నారు. అదే అదునుగా భావించిన సెంటర్ నిర్వాహకులు అందిన కాడికి దండుకుంటున్నారు. మొబైల్ లింకు కోసం ప్రజల వద్ద 50 రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 100 నుంచి 150 రూపాయలు వసూలు చేస్తున్నారు. మిగతా వాటికైతే చెప్పనక్కర్లేదు. గతిలేక అడిగినన్ని డబ్బులు ఇవ్వక తప్పడం లేదు అని ప్రజలు వాపోతున్నారు. ఒంటరి వారు ,వృద్ధులు, నిరక్షరాస్యులు అంత దూరం వెళ్లి ఆధార్ సేవలు పొందాలంటే అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు.

**చూద్దాం అధికారుల్లో ఏమైనా చలనం వస్తుందో లేదో**

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి

**- ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**

పాలకవీడుప్రజాముచ్చటబీపిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను వినియోగించుకోవాలని మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య కోరారు.సోమవారంపాలకవీడు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమభావన సంఘాలతో సమావేశమైన తరువాత ఆయా గ్రామాల పరిధిలో బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాఠశాలల ఆధ్వర్యంలో రెండు పాఠశాల ఉపాధ్యాయులు సంయుక్తంగా మండల కేంద్రము నందు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలో పలువురు తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపించాలని నాణ్యమైన గుణాత్మకమైన విద్యతోపాటు జీవన సామర్థ్యాలను ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే చక్కగా నేర్పించడం జరుగుతుందని మండల విద్యాధికారి కాటయ్య యింజమూరి పేర్కొన్నారు గురుకుల పరీక్షలలో పాలకువీడు మండలం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అనేకమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే మంచి ర్యాంకులను సాధించారని తెలిపారు.విద్యతోపాటు ఆటలు శారీరక దృఢత్వంకు ఎక్సర్సైజ్,యోగా వంటివి ప్రభుత్వ పాఠశాలల్లోనే అందించగలరని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన ఆట స్థలాలు వ్యాయామ ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో విద్యార్థుల మానసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి కృషి చేస్తారని ప్రైవేట్ పాఠశాలల్లో అటువంటి అవకాశాలు చాలా తక్కువ అని ఆయన తెలిపారు తల్లిదండ్రులందరూ చైతన్యవంతంగా ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.




# జానపహాడ్ దర్గా వద్ద అగ్నిప్రమాదం



**- విద్యుత్ తీగ తెగిపడటంతో 3షాపులు దగ్ధం**

**-సుమారు రూ10 లక్షల ఆస్తి నష్టం**

పాలకవీడుప్రజాముచ్చటబీపాలకవీడు మండలం జాన పహాడ్ దర్గా వద్ద సోమవారం తెల్లవారుజామున విద్యుత్ తీగ తెగి 3 షాప్ ల పై పడటంతో మంటలు అంటుకుని అబ్దుల్ రెహమాన్,భాషా, సైదా,లకు చెందినపూజసామగ్రి,తినుబండారాల షాప్ లు పూర్తిగా దగ్ధమై సుమారు రూ పది లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు. ప్రమాదంలో ప్రాణ నష్టం జరగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్ని ప్రమాదంతో తీవ్రంగా నష్టపోయిన వారిని ఆర్థికంగా ఆదుకోవాలని స్థానికులు కోరారు.



# బాధిత గౌడ కుటుంబాలకు.. జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం నాయకుల పరామర్శ





హుజూర్ నగర్,ప్రజాముచ్చట:గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో..ఇటీవల తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు పడి మరణించిన నర్సింగ్ ధన మూర్తి గౌడ్ మరియు అనారోగ్యంతో మరణించిన యరగాని గురవయ్య గౌడ్ ల కుటుంబాలను సోమవారం జిల్లా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్,అసోసియేట్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచందర్ గౌడ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏలుగురి కిరణ్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు కాంపాటి రాధ క్రిష్ణ గౌడ్ మరియు నియోజక వర్గ గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా ఇతరగౌరవ పెద్దలు,నియోజకవర్గ పెద్దలు కలిసి పరామర్శించారు.ధనమూర్తి,గురవయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి సంతాపం ప్రకటించారు.అదే విధంగాగౌడ్ ఉద్యోగ సంక్షేమ సంఘం వారి నుండి 10000- మరియు ఆర్వీ హాస్పిటల్ సూర్యాపేట వారి నుంచి 10000/- తాటి చెట్టు పై నుంచి ప్రమాదవశాత్తు పడి మరణించిన కుటుంబానికి అందజేశారు.కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం..నియోజక వర్గ అధ్యక్షుడు తుమ్మల శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి మొక్క రమేష్ గౌడ్ కోశాది కారి పెండెం రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రతీయులపై న్యూజిలాండ్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు

మే 6న పార్లమెంటులో ఓ ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి ఎరికా స్టాన్‌ఫోర్డ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారిక ఉత్తర ప్రత్యుత్తరాలను తన వ్యక్తిగత జీమెయిల్ ఖాతాకు ఫార్వార్డ్ చేసుకున్నారన్న ఆరోపణలపై ఆమె వివరణ ఇస్తున్నారు. ఈ క్రమంలో, భారతీయుల నుంచి తనకు అందే ఈమెయిల్స్ గురించి ప్రస్తావించారు. 'ది ఇండియన్ వీకెండర్' కథనం ప్రకారం, స్టాన్‌ఫోర్డ్ మాట్లాడుతూ, "నేను అధికారిక సమాచార చట్టానికి కట్టుబడి ఉన్నాను. ప్రతిదీ రికార్డ్ అయ్యేలా చూసుకున్నాను, అవసరమైన వాటిని నా పార్లమెంటరీ ఈమెయిల్ చిరునామాకు ఫార్వార్డ్ చేశాను," అని తెలిపారు.ఆమె ఇంకా కొనసాగిస్తూ, "అయితే, కెల్విన్ డేవిస్ విషయంలో జరిగినట్లే, నాకు కూడా చాలా అయాచిత ఈమెయిల్స్ వస్తుంటాయి. ఉదాహరణకు, భారతదేశంలోని వ్యక్తుల నుంచి వలస సలహాలు కోరుతూ వచ్చేవి. వాటికి నేను ఎప్పుడూ స్పందించను. నేను వాటిని దాదాపు

# అమెరికన్ మ్యూజిక్ అవార్డ్స్-2025 వేడుకలో సందడి చేయనున్న నోరా ఫతేహి


ప్రముఖ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహి తన కెరీర్‌లో మరో కీలక మైలురాయిని చేరుకోబోతోంది. ఇటీవల జాసన్ డెరులోతో కలిసి విడుదల చేసిన 'స్నేక్' అనే మ్యూజిక్ సింగిల్ తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఆమె, ఇప్పుడు ప్రతిష్ఠాత్మక అమెరికన్ మ్యూజిక్ అవార్డ్స్ (ఏఎంఏ) 2025 వేదికపై సందడి చేయనుంది. ఈ వార్త ఆమె అభిమానులను, భారతీయ సంగీత ప్రియులను ఎంతగానో ఆనందపరుస్తోంది.ఈ ఏడాది 51వ అమెరికన్ మ్యూజిక్ అవార్డ్స్ కార్యక్రమం అమెరికాలోని లాస్ వెగాస్‌లో కొత్తగా ప్రారంభించిన ఫాంటైన్‌బ్లూలో జరగనుంది. భారతీయ కాలమానం ప్రకారం వేప్రముఖ పాప్ సింగర్, నటి జెన్నిఫర్ లోపెజ్ ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించనుంది. నోరా ఫతేహి, జాసన్ డెరులోతో కలిసి చేసిన 'స్నేక్' పాట ఇప్పటికే బీబీసీ ఏషియన్ మ్యూజిక్ చార్టులలో అగ్రస్థానంలో నిలవడమే కాకుండా, 130 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించి సంచలనం సృష్టించింది.ఎ 27వ తేదీ తెల్లవారుజామున ఈ వేడుకలు ప్రారంభమవుతాయి.

# నాజీల ఓటమికి కారణాలు... సామ్రాజ్యవాదుల కట్టుకథలు



నాజీ జర్మనీని ఓడించినది ప్రధానంగా సోవియట్ యూనియన్. తమ మాతృ దేశ రక్షణ కోసం సోవియట్ ప్రజలు చేసిన అపార త్యాగాలు ఎవరి ఊహలకూ అందనంత స్థాయిలో ఉన్నాయి. ఐతే, మొదటినుంచీ పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు ఈ సత్యాన్ని ఏదో ఒక విధంగా మరుగుపరిచి నాజీ జర్మనీ ఓటమికి కారణం తాము చేసిన ప్రయత్నాలే అని చెప్పుకోడానికి ప్రయత్నిస్తూనే వున్నారు. ప్రారంభంలో ఈ ప్రయత్నం చాప కింద నీరులాగా సాగింది. అప్పట్లో కనీసం ఆ పశ్చిమ దేశాల ప్రజలు కూడా వారి ప్రచారాన్ని విశ్వసించలేదు. ఇక ఆ పశ్చిమ దేశాల మేథావులైతే ప్రత్యక్షంగా ఆ యుద్ధాన్ని చూసినవారు గనుక అది ఎలా పరిణమించిందో తెలుసు గనుక ఈ తప్పుడు ప్రచారం వారి వద్ద చెల్లలేదు.నాజీ జర్మనీని ఓడించినది ప్రధానంగా సోవియట్ యూనియన్. తమ మాతృ దేశ రక్షణ కోసం సోవియట్ ప్రజలు చేసిన అపార త్యాగాలు ఎవరి ఊహలకూ అందనంత స్థాయిలో ఉన్నాయి. ఐతే, మొదటినుంచీ పశ్చిమ దేశాల సామ్రాజ్యవాదులు ఈ సత్యాన్ని ఏదో ఒక విధంగా మరుగుపరిచి నాజీ జర్మనీ ఓటమికి కారణం తాము చేసిన ప్రయత్నాలే అని చెప్పుకోడానికి ప్రయత్నిస్తూనే వున్నారు. ప్రారంభంలో ఈ ప్రయత్నం చాప కింద నీరులాగా సాగింది. అప్పట్లో కనీసం ఆ పశ్చిమ దేశాల ప్రజలు కూడా వారి ప్రచారాన్ని విశ్వసించలేదు. ఇక ఆ పశ్చిమ దేశాల మేథావులైతే ప్రత్యక్షంగా ఆ యుద్ధాన్ని చూసినవారు గనుక అది ఎలా పరిణమించిందో తెలుసు గనుక ఈ తప్పుడు ప్రచారం వారి వద్ద చెల్లలేదు.ఈ విధంగా సత్యాన్ని మరుగుపరిచే విషయంలో హాలీవుడ్ కూడా తెలిసో తెలియకో తన వంతు పాత్ర పోషించింది. హాలీవుడ్‌లో నిర్మించిన పలు బ్లాక్‌బస్టర్ చిత్రాలు – 'ది లాంగెస్ట్ డే', 'ది గన్స్ ఆఫ్ నవ్రాన్, మొదలు 'సేవింగ్ ప్రైవేట్ రియాన్' వరకూ–పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలు నాజీలకు వ్యతిరేకంగా ఎలా 'గొప్పగా' పోరాడారో, ఏ విధంగా నాజీలను ఓడించారో ఆ చిత్రాల్లో చూపించారు. ఈ చిత్రాలు పశ్చిమ దేశాల ప్రేక్షకుల కోసం ప్రధానంగా ఉద్దేశించబడ్డాయి. అందుకే ఆ చిత్రాల మౌలిక కథనాలు ఆ విధంగా ఉన్నాయి. కాని రెండవ ప్రపంచ యుద్ధం ప్రధానంగా నాజీ జర్మనీకి, పశ్చిమ సామ్రాజ్యవాద దేశాలకు నడుమ జరిగినట్టు, నాజీలను, దాని మిత్రులను పశ్చిమ దేశాలు ఓడించినట్టు జరుగుతున్న తప్పుడు ప్రచారానికి ఆ చిత్రాలు బలాన్ని చేకూర్చాయి.ఆ యుద్ధంలో బ్రిటన్ సుమారు 5 లక్షల మంది ప్రజల ప్రాణాలను కోల్పోయింది. వారిలో సైనికులు, పౌరులు కూడా ఉన్నారు. అమెరికా అంతకన్నా తక్కువ సంఖ్యలోనే ప్రాణ నష్టాన్ని చవి చూసింది. దీనిని సోవియట్ యూనియన్‌తో పోల్చి చూడండి. ఆ దేశం 2 కోట్ల 70 లక్షల మంది ప్రజల ప్రాణాలను కోల్పోయింది. కాని ఈ వాస్తవం పాశ్చాత్య దేశాల ప్రజల జ్ఞాపకాల్లో ఎక్కడా మిగలలేదు. వాస్తవానికి యుద్ధంలో ఎంతెంతమంది ప్రాణాలను త్యాగం చేశారన్నది ప్రధానం కాదు. ఆ సంఖ్య ఎంత తక్కువైనా, వారి త్యాగాలను గౌరవించాల్సిందే. కాని పాశ్చాత్య దేశాల ప్రజానీకం జ్ఞాపకాల్లో సోవియట్ ప్రజల అపార త్యాగాలకు ఏ స్థానమూ లేకపోవడం మాత్రం చాలా అన్యాయం.పశ్చిమ దేశాలు ఆ యుద్ధం ముగిసిన తర్వాత మొదలుబెట్టిన ప్రచ్ఛన్న యుద్ధ వ్యూహానికి ఇది చాలా ఉపయోగపడింది. సోవియట్ యూనియన్ త్యాగాలను మరుగుపరచడంతోబాటు, సామ్రాజ్యవాద దేశాలు మరొక దుర్మార్గమైన ప్రచారానికి తెర తీశారు. సోవియట్ యూనియన్ విస్తరణ కాంక్షతో ఉందని, పశ్చిమ యూరప్‌ను ఆక్రమించుకోడానికి పథకాలు పన్నుతోందని వారు ప్రచారం మొదలుబెట్టారు. అప్పుడే ముగిసిన యుద్ధంలో ఏకంగా 2 కోట్ల 70 లక్షల మందిని పోగొట్టుకుని భారీ స్థాయిలో వినాశనాన్ని చవిచూసిన సోవియట్ యూనియన్ అంత త్వరలో ఏవిధంగా విస్తరణకు పూనుకుంటుంది? ఈ ఇంగిత జ్ఞానం కూడా పశ్చిమ దేశాల ప్రచారకులకు లేదు. విన్‌స్టన్ చర్చిల్ వంటి పక్కా సామ్రాజ్యవాది నాయకత్వంలో సోవియట్ వ్యతిరేక ప్రచారానికి పూనుకున్నారు. యూరప్‌కు సోవియట్ నుండి ప్రమాదం పొంచి వుందని పాట ఎత్తుకున్నారు. నిజానికి యూరప్ దేశాల పాలకవర్గాల ఆధిపత్యానికి రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో అంతర్గతంగానే తీవ్ర సవాలు ఎదురైంది. దానిని తిప్పికొట్టడానికి ఆ పాలకవర్గాలు ప్రజలకు పలు రాయితీలను ఇవ్వవలసి వచ్చింది. అటువంటి రాయితీలలో సంక్షేమ రాజ్యం అనేది ఒకటి. దేశీయంగా సంక్షేమరాజ్యాన్ని ఏర్పరచడంతోబాటు తమ ఆధీనంలో ఉన్న వలసలకు స్వతంత్రాన్ని ఇవ్వడం రెండవది (ఈ రెండవ చర్యకు చర్చిల్ పూర్తి వ్యతిరేకి).వాస్తవానికి యాల్టాలో, పోట్స్‌డామ్ సమావేశాల్లో కుదిరిన అవగాహనకు సోవియట్ యూనియన్ పూర్తిగా కట్టుబడి వ్యవహరించింది (ఫాసిస్టు కూటమికి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులు ఈ రెండు సమావేశాల్లో పాల్గొన్నాయి). వాస్తవానికి గ్రీస్‌లో విప్లవం ఆ కాలంలో తలెత్తినప్పుడు దానికి సహాయంగా నిలవడానికి సోవియట్ యూనియన్ ముందుకు రాలేదు. ఆ కారణంగా గ్రీక్ విప్లవం ఓటమిపాలైంది. ఐనా సరే, సామ్రాజ్యవాదులు మాత్రం సోవియట్ యూనియన్‌ను ఒక భూతంగా చిత్రించడం మాత్రం మానుకోలేదు. ఆ ప్రచారం ద్వారా పశ్చిమ దేశాల పాలకవర్గాలు తమ ఆధిపత్యానికి ఎదురౌతున్న సవాలును తట్టుకోడానికి ప్రయత్నించారు.బ్రిటిష్ వలసగా భారతదేశం ఉన్నప్పుడు ఇక్కడి ప్రజల నుండి బలవంతంగా చేయించిన త్యాగాలు పశ్చిమ దేశాలు అన్నీ కలిసి రెండో ప్రపంచ యుద్ధంలో చేసి త్యాగాలకన్నా చాలా ఎక్కువ అన్నది చాలా మంది గుర్తించరు. ఆ యుద్ధంలో తూర్పు రంగాన బ్రిటన్ జపాన్‌తో తలపడవలసి వచ్చింది. అందుకయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అప్పటి భారతదేశం లోటు బడ్జెట్ ద్వారా భరించింది. ఆ యుద్ధంలోకి భారతీయులు వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండానే బలవంతంగా లాగబడ్డారు. భారతదేశం నుండి యుద్ధ ఖర్చుల నిమిత్తం బ్రిటన్ బలవంతంగా రుణాలు తీసుకుంది. ఆ రుణాలను న్యాయంగా ఇండియాకు తిరిగి చెల్లించాల్సి వుంది. కాని యుద్ధం ముగిసిన చాలా కాలం వరకూ తిరిగి చెల్లించనేలేదు. బడ్జెట్‌లో ఏర్పడిన లోటు కారణంగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో అప్పుడు ఎటువంటి రేషనింగు విధానమూ లేదు. దాంతో బెంగాల్ గ్రామీణ ప్రాంతాల్లో విపరీతమైన కరువు ఏర్పడింది. ఆ కరువుకు 30 లక్షల మంది బలయ్యారు (అదే బ్రిటన్‌లో మొత్తం యుద్ధకాలం అంతటికీ 5 లక్షల మంది మాత్రమే మరణించారు). ధరల పెరుగుదల కారణంగా బ్రిటన్ ఇండియాకు తిరిగి చెల్లించవలసిన రుణం విలువ బాగా పడిపోయింది. దానికి తోడు పౌండు విలువను 1949లో తగ్గించారు. రుణం పౌండ్ల లెక్కల్లో ఉన్నందున వాస్తవంగా ఇండియాకు దక్కినది అసలు రుణంలో కొద్ది భాగం మాత్రమే. యుద్ధంలో పాల్గొనడానికి ఏ మాత్రమూ సంసిద్ధం కాకపోయినా, బ్రిటన్ అనుసరించిన విధానం వలన 30 లక్షల మంది బెంగాలీ ప్రజలు ఆ యుద్ధానికి బలైపోయారు.ఇప్పుడు నాజీలను ఓడించడంలో సోవియట్ యూనియన్ పాత్రను కప్పిపుచ్చే ప్రయత్నం ట్రంప్ హయాంలో తారాస్థాయికి చేరింది. నిజానికి నాజీ జర్మనీని ఓడించినది ప్రధానంగా అమెరికాయేనని పచ్చి అబద్ధాలను అడ్డగోలుగా ట్రంప్ ప్రకటించేస్తున్నాడు. కొత్త తరం యువతకు ఆ యుద్ధానికి సంబంధించిన పూర్తి వాస్తవాలు తెలియకపోవచ్చు. కాని 1946లో పుట్టిన ట్రంప్ కు యుద్ధానంతర కాలపు జీవితంతో ప్రత్యక్షానుభవం ఉంది. ఐనా, ఇలా సిగ్గు లేకుండా పచ్చి అబద్ధాలను వాగడం ట్రంప్ కే చెల్లింది. యుద్ధం ముగిసిన తర్వాత సామ్రాజ్యవాదులు మొదలుబెట్టిన తప్పుడు ప్రచారానికి ఇది కొనసాగింపే.ఈ ఏడాది నాజీ జర్మనీపై విజయం సాధించి 80 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాస్కోలో విజయోత్సవాలు నిర్వహించారు. వాటిలో పాల్గొనడానికి అప్పటి మిత్ర దేశాలైన బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ తదితర దేశాలకు రష్యా ఆహ్వానం పంపింది. కాని సామ్రాజ్యవాద దేశాలు ఆ ఉత్సవాలను బహిష్కరించాయి. ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని అవి సాకుగా చూపించి ఉత్సవాలకు ఎగనామం పెట్టాయి. నిజానికి ఆనాటి యుద్ధంతో పుతిన్‌కు ఏ సంబంధమూ లేదు. కాని అప్పటి ఘన విజయాన్ని ఇప్పుడు సంబరంగా జరుపుకుని ఆ ఖ్యాతిలో వాటా కొట్టేద్దామని పుతిన్ తాపత్రయ పడుతున్నాడు. అంతమాత్రం చేత సామ్రాజ్యవాద దేశాలు ఆ ఫాసిస్టు వ్యతిరేక విజయోత్సవాలను బహిష్క రించడం సమర్ధనీయం కానే కాదు. పోనీ అలా బహిష్కరించడానికి వారు అప్పటి సోవియట్ యూనియన్‌కు ఇప్పటి పుతిన్‌కు తేడా ఉందని ఏమైనా వాదన ముందుకు తెచ్చారా అంటే అదీ లేదు.ఐతే ఈ సందర్భంలో ఒక విషయాన్ని మనం గుర్తించాలి. కేవలం చైనా, వియత్నాం, క్యూబా వంటి సోషలిస్టు దేశాలు మాత్రమే కాకుండా చాలా మూడవ ప్రపంచ దేశాలు ఈ విజయోత్సవాలకు హాజరయ్యాయి. వాటిలో బ్రెజిల్, వెనిజులా, బుర్కినా ఫాసో (ఈ దేశం ఇప్పుడు ఫ్రెంచి–అమెరికన్ సామ్రాజ్యవాదంతో తలపడుతోంది) వంటి దేశాలు ఉన్నాయి. ఈ ఉత్సవాలలో భారతదేశం పాల్గొనలేదు. ఇదేమీ ఆశ్చర్యం కలిగించేది కాదు. ప్రస్తుత ప్రభుత్వ అధినేతల హిందూత్వ వాదానికి మూలాలు ముస్సోలినీ, హిట్లర్‌ల దగ్గర నుంచి సంక్రమించాయి. ఆ యుద్ధ కాలంలో హిందూత్వ వాదులు నాజీలకు మద్దతుగా వ్యవహరించారు. ప్రపంచం లోని అత్యధిక మెజారిటీ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా నిలిచారు.ఇక్కడ ఇంకొక అంశాన్ని కూడా చూడాలి. చాలా దేశాల్లో ఫాసిస్టు శక్తులు తిరిగి అధికారంలోకి వస్తున్నాయి. ఇటువంటి సమయంలో ఫాసిస్టు–వ్యతిరేక ఉత్సవాలలో పాలుపంచుకోవడం పశ్చిమ దేశాల సామ్రాజ్య వాదులకు ప్రాధాన్యతాంశంగా ఉండదు. ఎందుకంటే సామ్రాజ్యవాద శక్తులు ఈ ఫాసిస్టు శక్తులలో చాలా వాటితో పొత్తులకు సుముఖంగా ఉన్నారు. ఇలా ఉన్నవారిలో డొనాల్డ్ ట్రంప్ అందరికన్నా ముందుంటాడు. అతగాడి అనుంగు మిత్రుడు ఎలన్ మస్క్ జర్మన్ నయా నాజీ పార్టీ అయిన ఎ.ఎఫ్.డి కి వీరాభిమాని. రష్యాతో ప్రస్తుతం యుద్ధంలో ఉన్న ఉక్రెయిన్ ప్రభుత్వానికి సామ్రాజ్యవాద దేశాల మద్దతు ఉంది. ఆ ఉక్రెయిన్ ప్రభుత్వం నిండా స్టెపాన్ బండేరా అనుయాయులు ఉన్నారు. ఈ స్టెపాన్ బండేరా రెండో ప్రపంచ యుద్ధ కాలంలో తమను ఆక్రమించుకోడానికి వచ్చిన నాజీలకు బంటుగా వ్యవహరించాడు.

# అంతటా దోపిడి అవుతున్న ఆమె శ్రమ




దేశంలోని తల్లులు రక్తలేమితో బాధపడుతున్నారు. నిజానికి కార్మిక రంగంలో వున్న మహిళల పట్ల చాలా నిర్లక్ష్యం కనిపిస్తున్నది. రైతు కూలీలు, బీడీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, చేనేత కార్మికులు, మత్స్యకార, పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న స్త్రీలపై జరిగిన పరిశోధనలో వారు రక్తలేమితో మధ్య వయస్సులోనే వంగిపోయి, కీళ్ళు అరిగిపోయి, ప్రభుత్వాల నుండి యాజమాన్యాల నుండి ఎటువంటి సహాయం లేక పిల్లలకు పాలు కూడా ఇవ్వలేని స్థితిలో జీవిస్తున్నారు. గర్భవతులుగా వున్నప్పుడు కూడా కూలికి వెళ్ళకపోతే జరగక మురికి వాడల్లో వుంటూ పౌష్టికాహారం లేక పచ్చుళ్ళు తింటూ జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంలోనైతే నడి ఎండల్లో నాట్లు వేయడం, పగిలిన కాళ్ళతో కూడా బురదలో దిగి కలుపు తీయడం, మధ్యాహ్నానికి కళ్ళు తిరిగి పడిపోతున్నా అటు పాలకులు గాని ఇటు భూస్వాములు గాని మజ్జిగ కూడా ఇవ్వని దయలేని ప్రభుత్వంలో అభాగ్యంగా జీవిస్తున్నారు. ముఖ్యంగా చేనేత రంగంలో వున్న స్త్రీలు రక్తలేమితో బాధ పడుతున్నట్లుగా సర్వేలు చెపుతున్నాయి. మహిళల శ్రమ దోపిడీ గురించి మహిళా మేధావులు వ్యధాపూరితమైన విషయాలను ప్రపంచం ముందుకు తెస్తున్నా పాలకులు పట్టించుకోవటం లేదు.మహిళలు ఇంటా బయటా చాకిరీ చేస్తున్నారు. కాని కోట్లాది మంది మహిళల కోట్లాది గంటల శ్రమకి ఆర్థిక విలువ లేదు. గుర్తింపు లేదు. ఎవరైనా గృహిణిని 'మీరేం పని చేస్తారు?' అంటే 'నేనేమీ చెయ్యను!' అంటుంది. రోజంతా తను చేసే పనిని 'పని' కాదు అని చెబుతుంది. ఆమె కుటుంబం కూడా ఆమె పని చెయ్యదు అని చెబుతుంది. విరామం లేకుండా ఇంట్లో ఆమె చేసే చాకిరీకి ఎలాంటి విలువ లేదు. ఈ దేశంలో కోట్లాది మంది మహిళలు ప్రతి రోజూ చేసే పని అదృశ్యం అవుతుంది. కుటుంబానికే కాదు, ప్రభుత్వాలకూ కనబడదు. కొన్ని గణాంకాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా మహిళలు చేసే గృహ, సంరక్షణ శ్రమకు ఆర్థిక విలువ లెక్కించినట్లైతే అది కొన్ని బిలియన్ డాలర్ల విలువైనదిగా ఉంటుంది. అయినప్పటికీ ఈ శ్రమ ఎప్పుడూ ఆర్థిక లెక్కల్లోకి రాదు. దానికి కారణం తరతరాలుగా మహిళల శ్రమను సహజమైన బాధ్యతగా చూడడం. అంటే మహిళలు పుడుతూనే చీపుళ్ళు, చాటలు, గరిటెలు పట్టుకుని పుట్టినట్టు. ఇంటి పని మహిళలకు చాలా సహజమైనదనే ప్రచారం పితృస్వామ్య సమాజం చేసింది.భారత రాజ్యాంగం స్త్రీల కోసం, మహిళల రక్షణ కోసం వారి ఆర్థిక వెసులుబాటు కోసం, వారి విద్యాభివృద్ధి కోసం ఎన్నో చట్టాలు చేసింది. కాని చాలామంది కొడుకుతో సమానంగా కూతురుకి సమాన ఆస్తి ఇవ్వడంలేదు. అందువల్ల వాళ్ళు నిర్భాగ్యులుగా జీవించాల్సి వస్తుంది. గ్రామాల్లో కొడుకుతో సమానంగా కూతుర్ని చదివించటం లేదు. చివరకు కార్పొరేట్ స్కూళ్లలో కొడుకులను, గవర్నమెంటు స్కూల్‌లో కూతుళ్లను చదివిస్తుంటారు. ఇప్పుడు పదవ తరగతి పాసయిన ఆడపిల్లల్ని ఇంటర్మీడియట్‌లో చేర్చటం లేదు. వందల మంది ఆడపిల్లలకి బాల్య వివాహాలు జరుగుతున్నాయి. వాళ్ళు ఇంటర్‌కి వెళితే, ఊరు దాటి వెళితే ప్రేమలో పడతారనే అపోహతో తల్లిదండ్రులే వారిని నిరోధిస్తున్నారు. నిజానికి మనుస్మృతి చదవకపోయినా ఆ భావజాలం మాత్రం తండ్రుల మీద, భర్తల మీద బలంగా వుంది.దళిత వాడల్లో తాగుడు ఎక్కువై తల్లిని, భార్యను నిందిస్తున్నారు. తాగుడు కోసం భార్యను కొట్టి డబ్బు తీసుకుంటున్నారు. ఇంట్లో పిల్లలు చదువుకొనే వాతావరణం లేకుండా చేస్తున్నారు. కొన్ని ఇళ్ళలో స్త్రీలు పొయ్యి మీద కుండ పెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది. మరొకవైపు వ్యవసాయంలో పని దినాలు బాగా తగ్గిపోయాయి. ఈ పరిస్థితుల్లో కార్పొరేటు సంస్థలు రొయ్యలు బాగు చేయటం కోసం రాత్రి పూట 11 గంటల నుండి స్త్రీలను ఆటోల్లో పనులకు తీసుకొని వెళ్తున్నారు. అందుకు వాళ్ళకు అనేక జబ్బులు వస్తున్నాయి. పిల్లలకు ఆలన పాలన చూడలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వాలు వ్యవసాయ కూలీల జీవన వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నాయి.బడుగు వర్గాల్లోనే కాదు. అన్ని వ్యవస్థల్లోను స్త్రీలు పురుష పెత్తనం కింద నలిగిపోతున్నారు. ఇదే అదనుగా మత వ్యవస్థలు, పాలకులు మత కులోన్మాదాలను ప్రోత్సహిస్తున్నారు. మత క్షేత్రాలను సందర్శించే యాత్రలను ప్రోత్సహిస్తూ ఉత్పత్తి క్రమం నుండి ఆచార సాంప్రదాయాల్లోకి స్త్రీలను నెడుతున్నారు. నిజానికి ఇప్పుడు స్త్రీ మాతృత్వం మీద విపరీతమైన నిర్లక్ష్యం జరుగుతున్నది. ఎంతోమంది యువతులు ఉద్యోగాలు లేక, కట్న కానుకలు ఇవ్వలేక, పెళ్ళిళ్ళు గాక, ఒంటరి మహిళలుగా జీవిస్తున్నారు. ఇక భర్త చనిపోయిన, భర్తలు వలసలు పోయిన స్త్రీల మీద అరాచక శక్తులు దాడులు చేస్తున్నాయి. అసెంబ్లీలోనే వీటిపైన చర్చ జరుగుతుంది. ఒకపక్క గుట్కా, గంజాయి వంటి రకరకాల మత్తు పదార్థాలు, రకరకాల లిక్కర్లు ప్రతి వీధిలో దొరుకుతున్నాయి. ఇంటింటికి సరాఫరా చేసేవాళ్ళు కూడా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో స్త్రీ మాతృత్వాన్ని, వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం, విద్యా వ్యాపార, కార్మిక రంగాల్లో పనిచేస్తున్న స్త్రీలను శ్రమ దోపిడీ నుంచి రక్షించుకోవడం కోసం భారత రాజ్యాంగ స్ఫూర్తితో ఉద్యమించాల్సిన సందర్భం ఇది.


# అగ్నికీలలు మింగేస్తున్నా పాఠాలు నేర్వమా

హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే సంభవిస్తున్న దుస్థితికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరుగుతాయనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి.నిర్లక్ష్యపు నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే, భవనాల్లో ఎక్కువగా దారితీసేవి విద్యుత్ సంబంధిత లోపాలే. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, అధిక లోడు మోస్తున్న సర్క్యూట్లు, అర్హత లేనివారితో చేయించిన తాత్కాలిక మరమ్మతులు%ొ%షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రం. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడం, మానవ నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి.ప్రణాళికాబద్ధం కాని వేగవంతమైన పట్టణీకరణ అధిక జనసాంద్రతకు దారితీసింది. వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనాన్ని వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాల తీవ్రతను పెంచుతుంది. అనేక నగర చారిత్రక కేంద్రాలు ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో నిండి ఉంటాయి. ఇవి ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. చిన్న మంటలు కూడా నియంత్రణకు అందని మహా విషాదాలుగా మారతాయి. అక్రమ నిర్మాణా లతో పాటు ఆక్రమణలు అత్యవసర మార్గాలను మూసి వేస్తాయి. ప్రాణాలను కాపాడే అవకాశాలను తగ్గిస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగిన ప్పుడు భవనం నుండి బయటపడటం కష్టమవుతుంది.సమస్యకు మరో కీలక కోణం ఏమిటంటే, మన దేశంలో అగ్ని భద్రతా నియమాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో తీవ్ర లోపాలున్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్, వివిధ రాష్ట్రాల అగ్నిమాపక సేవల చట్టాలు భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలైన ఫైర్–రెసిస్టెంట్ మెటీరియల్ వాడకం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ డిటెక్షన్, అణచివేత వ్యవస్థలు, తప్పనిసరి ఆడిట్‌లు, నిరభ్యంతర ధృవీకరణ పత్రం తప్పనిసరి చేస్తాయి. అయినప్పటికీ వీటి ఆచరణలో అనేక లోపాలున్నాయి. తగినంత మంది శిక్షణ పొందిన ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం, నియంత్రణ సంస్థలలో వనరుల కొరత, తనిఖీ అనుమతి ప్రక్రియలో జాప్యం, అవినీతి, భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, బాధ్యులను న్యాయస్థానాలకు అప్పగించే ప్రక్రియలో లోపం%ొ%నిర్లక్ష్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్ని భద్రత పట్ల విస్తృతమైన ప్రజా అవగాహన లేకపోవడం, సౌలభ్యం ఖర్చులకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి కూడా ఈ సమస్య తీవ్రతరం చేస్తున్నాయి. భవనాలలో నివసించే వారికి, పని చేసే వారికి ప్రాథమిక అగ్ని భద్రతా పద్ధతులు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు.అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలో అవగాహన ఉండదు. ప్రైవేట్ భవనాలలో అగ్నిమాపక డ్రిల్స్ నిర్వహించడం చాలా అరుదు. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.ఈ బహుముఖ సమస్యను పరిష్కరించడానికి పటిష్టమైన, సమగ్ర వ్యూహం అవసరం. దీనికి ప్రభుత్వ నిబద్ధత, కఠినమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. కేవలం చట్టాలు ఉండటం కాదు. వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి.



# పాలకుల సైన్సు, గణిత పరిజ్ఞానం అమోఘం!

కేంద్రంలో అధికారంలో ఉన్న మన దేశ నాయకుల ఆలోచనా విధానం ఎలా ఉంది? గణితం, సైన్సు వంటి విషయాల పట్ల వారికున్న పరిజ్ఞానం ఎంత అనేది బేరీజు వేసుకుందాం!మహా కుంభమేళాకు అరవై ఆరు కోట్ల మంది వచ్చి పుణ్యస్నానాలు చేశారని మన దేశ నాయకులు, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నాయకులు కలిసికట్టుగా డప్పుకొట్టి ప్రచారం చేసుకున్నారు. అదెలాగా? అని అడిగితే మన లాంటి సామాన్యులకు వారు సమాధానం చెప్పరు. మనం అల్పులం కదా? వారి గణిత స్థాయిని మనం అందుకోలేమని వారు అనుకొని ఉండొచ్చు. అందుకే కొన్ని సంస్థలు, కొందరు స్వతంత్ర జర్నలిస్టులు లెక్కలు వేశారు. ఏలిన వారి గణిత పరిజ్ఞానం ఇదీ అని ప్రజల ముందు పెట్టారు. దేశ జనాభా 140 కోట్లు. ఇందులో 66 కోట్లు అంటే, సుమారు సగం జనాభా కుంభమేళా స్నానాలు చేశారని కదా చెప్పుకుంటున్నారు. దేశంలో పసిపాపలు, పదేళ్ల లోపు పిల్లల జనాభా 25 కోట్లు. సుమారు 15 కోట్ల మంది వయోవృద్ధులు, వికలాంగులు-ముస్లింలు-క్రైస్తవులు ఇంకా ఇతర మతస్థులు 20 కోట్ల మంది ఉన్నారు. వీరెవరూ కుంభమేళా స్నానాలకు రాలేదు. రానివారి లెక్క చూస్తే, అది సుమారు 55 కోట్ల మంది అవుతున్నారు. వీరుగాక, అలాంటి సనాతన సంప్రదాయం పట్ల అభిరుచి లేని వారు విముఖత చూపేవారు మరి, కోట్ల మందే ఉంటారు. వీరందరిని తీసేస్తే స్నానాలు చేసిన వారి సంఖ్య 66 కోట్లు ఎలా వస్తుంది? వచ్చారనడానికి ఆధారమే లేదు. ఇలా కాకుండా, మరో రకంగా కూడా ఒక సంస్థ వారు సర్వే నిర్వహించారు. బస్సులు, రైళ్లు, విమానాలు, కార్లు వంటి వాటిపై అక్కడికి చేరుకున్న వారి సంఖ్య లెక్క కట్టారు. ఏ వాహనంలో ఎంతమంది ప్రయాణించగలరో మనకు తెలుసు గనుక, రోజుకు అవి ఎన్ని ట్రిప్‌లు వేయగలవో తెలుసు గనక ఒక రోజులో ప్రయాగ్‌కు ఎంతమంది చేరుకోగలరో తెలిసిపోతుంది. ఆ రకంగా మన పాలకులు చెప్పే 66 కోట్ల జనం అబద్ధం అని తేలింది.కుంభమేళాలో తొక్కిసలాట జరిగి కొందరు మరణిస్తే, అక్కడి టెంట్‌లు తగలబడి కొందరు, రోడ్డు ప్రమాదాల్లో కొందరు, రైల్వేస్టేషన్‌లలో తొక్కిసలాట జరిగి కొందరు మరణిస్తే, రాష్ట్ర, దేశ నాయకులెవరూ సంతాపం తెలుపలేదు. తమ అసమర్థతను ఒప్పుకుని దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది-చెప్పలేదు. మృతుల కుటుంబాలను




ఏ రకంగానూ ఆదుకోలేదు. పైగా-కుంభమేళా మృతులకు "భగవంతుడు లభించాడని'-యు.పి ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ యోగి కూడా అదేవిధంగా భగవంతుడిలో ఐక్యం కావడానికి ప్రయత్నించవచ్చు కదా? రోగాల బారిన పడ్డ వాళ్లూ, కాళ్లూ, చేతులూ విరిగినవారు ఎందరో ఆస్పత్రుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. యోగి చెప్పిన విధంగా వారికి భగవంతుడు ప్రాప్తించడం లేదు. ఇక్కడ సామాన్య జీవితమూ దొరకడం లేదు. ఇక యోగి, మోడీలు కూడా దేశ ప్రజల్ని నమ్మించడానికి చుట్టూ తాళ్లు కట్టుకుని, బాడీగార్డులను పెట్టుకుని కుంభమేళా స్నానం చేశామనిపించారు. వారికి బాడీగార్డుల మీద ఉన్న విశ్వాసం దేవుడి మీద లేదన్నది ఈ దేశ ప్రజలకు అర్థమైంది. ఆ సందర్భంలోనే ఒక సంఘటన జరిగింది. ఒక బిజెపి అంధభక్తుడు మురికి గంగలో పలుమార్లు మునిగి తేలడం వల్ల, పవిత్ర జలాలనుకుని వాటిని మింగడం వల్ల- తీవ్రంగా జబ్బుపడ్డాడు. అతనికి గత ప్రభుత్వం కాంగ్రెస్ అంటేనే చిర్రెత్తుకొస్తుంది. అందువల్ల తమ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కట్టించిన ఆసుపత్రిలోనే తనను చేర్పించాలని పట్టుబట్టాడు. కుటుంబ సభ్యులూ, మిత్రులూ కలిసి ఆసుపత్రుల చరిత్ర తవ్వుతూ తిరిగారు. వారి పట్టణంలో కాదుగదా, దేశమంతా దుర్భిణి వేసి వెతికినా అలాంటిది ఏదీలేదని, తెలిసేసరికి పేషెంట్‌కు ప్రాణం మీదికి వచ్చింది. విధి లేక అందుబాటులో ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేర్పించారు. ఈ ప్రపంచమే నిద్రలో జోగుతున్న మనుషుల గుంపు! నిద్రలో ఉన్నవారు మెలకువగా ఉన్నవారిని భరించలేరు. విశ్వాసకులు అవిశ్వాసకుల్ని భరించలేనట్టుగా మెలకువగా ఉన్నవారు ఏవేవో శబ్దాలు చేస్తున్నారని, తమను నిద్రపోనివ్వడం లేదని నిద్రలో జోగే జనం, మనోభావాలు దెబ్బ తీసుకుంటారు. ఉత్తరప్రదేశ్‌లోని ఒక జైలు అధికారులు మహా కుంభమేళా త్రివేణి సంగమం నుండి కొన్ని నీళ్లు తెప్పించారు. జైలు ట్యాంకులో కలిపి అక్కడి ఖైదీలందరికీ ఆ నీళ్లతో స్నానం చేసే అవకాశం కలిగించారు. వారి పాపాలు తొలగిపోతాయన్నది వారి విశ్వాసం. అదే నిజమైతే, పాపాలు తొలిగిన ఖైదీలు కొందరైనా విడుదల కావాలి కదా? బీఫ్ కంపెనీల నుండి బలవంతంగా చందాలు వసూలు చేసుకునేవారు వరుసగా మహాకుంభ మేళాకు క్యూ కట్టారట! బీఫ్ కంపెనీ యజమానులంతా బిజెపి వారే గనుక, వారెలాగూ, ముందే వెళ్లి మునిగి ఉంటారు. వీరందరి పాపాలు పోవాలి కదా! ముస్లింల పేర్లతో బీఫ్ ఎగుమతులు చేసే బిజెపి వారు పవిత్రులైపోయినట్టేనా? వారు మళ్లీ కొత్త పాపాలు చేసుకోవచ్చా?కుంభమేళా పేరుతో చాలా గమ్మత్తులు జరిగాయి. అందులో ఒకటి ఇలా జరిగింది. కుంభమేళాకు వెళ్లలేని వారు వారి ఫొటోలు పంపితే ఆ ఫొటోలను త్రివేణి సంగమంలో ముంచి, మంత్రోచ్ఛారణతో మంగళ స్నానం చేయిస్తాం. దీనివల్ల కుంభమేళా స్నాన ఫలితం ఆ ఫొటోలో ఉన్న వారికి సంపూర్ణంగా లభిస్తుంది. ఈ అవకాశం ఉపయోగించుకోదలచిన వారు ఈ కింది ఫోన్ నెంబర్‌కు రూ.500 ఫోన్ పే గాని, గూగుల్ పే గాని చేయవచ్చు అని ఒక సంస్థ ప్రకటించింది. ఇకనేం మన దేశంలో అంధవిశ్వాసులకేం తక్కువ? వేల మంది ఎగబడ్డారు. వాడెవడో తెలివిగా కూచున్నచోట నుంచి కదలకుండా డబ్బు సంపాదించుకున్నాడు. వచ్చిన ఫొటోలు ఏరోజుకారోజు కాల్చేశాడు. విషయం బయటికి రాకుండా జాగ్రత్తపడ్డాడు. అయినా ఆ సంస్థ చేసిన మోసం పత్రికలెక్కింది. "పావన్ గంగాకి జల్ పవిత్ర్ హై, స్వఛ్ హై"-అని యు.పి ముఖ్యమంత్రి గొప్పగా మాట్లాడితే సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ "మిస్టర్ యోగీ! ఆ నీటిని తాగి చూపించు" అని సవాల్ విసిరారు. మహా కుంభమేళా నీటిలో ఫీకల్ (మలంలో వుండే) బ్యాక్టీరియా అధికంగా వుందన్న రిపోర్టు సంచలనంగా మారిన నేపథ్యంలో యోగికి ఆ సవాల్ విసిరారు ఆయన. యోగి నోరు మెదపలేదు.మోసపోవడానికి రెండు మార్గాలున్నాయి. 1.సత్యం కాని దాన్ని నమ్మడం. 2.సత్యాన్ని నమ్మడానికి ఇష్టపడక, తిరస్కరించడమే అంటారు డానిష్ తత్వవేత్త, రచయిత సోరెన్ ఆబీ కీర్కెగార్డ్.జీవశాస్త్రం మీద, వైద్యశాస్త్రం మీద మంచి "పట్టు" సాధించిన సంప్రదాయ సనాతన వాది కృష్ణ స్వరూప్‌దాస్‌జీ తన ప్రవచనంలో భక్తులకు ఇలా చెప్పాడు. "నెలసరిలో భర్తలకు వంట చేసి పెట్టే భార్యలు కుక్కలుగా పుడతారు." -గుజరాత్‌లోని భుజ్‌లో స్వామి నారాయణ్ మందిర్‌లో ఈ "వైజ్ఞానిక" అంశాన్ని సెలవిచ్చారు. దీన్ని మనం నమ్మాలి అని వారి భావన! అలాగే కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సత్య పాల్ సింగ్ మరొక అంశాన్ని వెలుగులోకి తెచ్చాడు. "వానరం నరుడిగా మారడాన్ని మనం చూడలేదు. మన పూర్వీకులు కూడా చూడలేదు. అసలు ఇంత వరకు ఎవరూ చూడలేదు. అందువల్ల జీవ పరిణామ సిద్ధాంతం తప్పు-దీన్ని మన విద్యాసంస్థల సిలబస్‌ల నుండి తీసివేయాలి!" అన్నాడు. దీన్ని అలా ఉంచి, వారు నమ్మే సృష్టి సిద్ధాంతాన్నే పరిశీలిద్దాం. మరి దేవుడిని ఎవరు చూశారూ? దేవుడు మనుషులను యథాతథంగా సృష్టిస్తున్నప్పుడు ఎవరు చూశారు? సత్యపాల్ సింగ్ కానీ, అతని పూర్వీకులు గానీ, వారివారి పూర్వీకులుగానీ చూశారా? ఆయన మనల్ని అడిగిన లాజిక్‌నే ఉపయోగించి మనం ఆయన్ని అడుగుతున్నాం కదా?'కమలం గుర్తు ఈ దేశంలో ఒక తాయత్తు లాంటిది. అది దగ్గరుంచుకుంటే- ఈడి, ఐటి లాంటివేవీ పట్టి పీడించవు' అన్నాడొక యువ సైన్సు కార్యకర్త వ్యంగ్యంగా-నిజమే కదా మనం చూస్తున్నది!

# అగ్నికీలలు మింగేస్తున్నా పాఠాలు నేర్వమా!

హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు కేంద్రాలుగా ఎలా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే సంభవిస్తున్న దుస్థితికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరుగుతాయనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల పర్యవసానమే. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలినిర్లక్ష్యపు నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే, భవనాల్లో ఎక్కువగా దారితీసేవి విద్యుత్ సంబంధిత లోపాలే. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, అధిక లోడు మోస్తున్న సర్క్యూట్లు, అర్హత లేనివారితో చేయించిన తాత్కాలిక మరమ్మతులు%ొ%షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రం. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడం, మానవ నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి.నిర్లక్ష్యపు నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే, భవనాల్లో ఎక్కువగా దారితీసేవి విద్యుత్ సంబంధిత లోపాలే. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, అధిక లోడు మోస్తున్న సర్క్యూట్లు, అర్హత లేనివారితో చేయించిన తాత్కాలిక మరమ్మతులు%ొ%షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రం. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే పెయింట్లు, రసాయనాలు, ప్లాస్టిక్ వంటి వాటిని అజాగ్రత్తగా నిల్వ చేయడం, మానవ నిర్లక్ష్యం కూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి.సమస్యకు మరో కీలక కోణం ఏమిటంటే, మన దేశంలో అగ్ని భద్రతా నియమాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో తీవ్ర లోపాలున్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్, వివిధ రాష్ట్రాల అగ్నిమాపక సేవల చట్టాలు భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలైన ఫైర్-రెసిస్టెంట్ మెటీరియల్ వాడకం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ డిటెక్షన్, అణచివేత వ్యవస్థలు, తప్పనిసరి ఆడిట్‌లు, నిరభ్యంతర ధృవీకరణ పత్రం తప్పనిసరి చేస్తాయి. అయినప్పటికీ వీటి ఆచరణలో అనేక లోపాలున్నాయి. తగినంత మంది శిక్షణ పొందిన ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం, నియంత్రణ సంస్థలలో వనరుల కొరత, తనిఖీ అనుమతి ప్రక్రియలో జాప్యం, అవినీతి, భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం, బాధ్యులను న్యాయస్థానాలకు అప్పగించే ప్రక్రియలో లోపం%ొ%నిర్లక్ష్యాన్ని ప్రోత్సహిస్తున్నాయి. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్ని భద్రత పట్ల విస్తృతమైన ప్రజా అవగాహన లేకపోవడం, సౌలభ్యం ఖర్చులకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి కూడా ఈ సమస్య తీవ్రతరం చేస్తున్నాయి. భవనాలలో నివసించే వారికి, పని చేసే వారికి ప్రాథమిక అగ్ని భద్రతా పద్ధతులు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు.అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలో అవగాహన ఉండదు. ప్రైవేట్ భవనాలలో అగ్నిమాపక డ్రిల్స్ నిర్వహించడం చాలా అరుదు. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.ఈ బహుముఖ సమస్యను పరిష్కరించడానికి పటిష్టమైన, సమగ్ర వ్యూహం అవసరం. దీనికి ప్రభుత్వ నిబద్ధత, కఠినమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. కేవలం చట్టాలు ఉండటం కాదు. వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వ భవనాలకు తప్పనిసరిగా నిర్ణీత కాల వ్యవధిలో అగ్ని భద్రతా ఆడిట్‌లు నిర్వహించాలి. వీటిని స్వతంత్ర, అర్హత కలిగిన థర్డ్ పార్టీల ద్వారా చేయించాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ప్రాంగణాలను సీల్ చేయాలి. ప్రమాదం జరిగితే క్రిమినల్ బాధ్యత వహించేలా చట్టాలు బలంగా ఉండాలి. అనుమతి ప్రక్రియను పారదర్శకంగా, అవినీతి రహితంగా, సాంకేతిక ఆధారితంగా మార్చాలి. రెండవది, అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయడానికి గణనీయమైన పెట్టుబడి పెట్టాలి. పట్టణ సవాళ్లకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది సంఖ్యను పెంచడం, కమ్యూనికేషన్ వ్యవస్థలు మెరుగుపరచడం,

# ట్రంప్ సుంకాలు, చైనా స్మార్ట్ కర్మాగారాలు, మన 'మేకిన్ ఇండియా'

దశాబ్దాల పాటు వివిధ దేశాలకు తరలించిన వస్తూత్పత్తి పరిశ్రమలను అమెరికాకు తిరిగి రప్పించి%ొ%అమెరికన్లకు ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగావకాశాలు కల్పించడానికి ప్రపంచ దేశాలపై సుంకాలను విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించాడు. ప్రభుత్వ పరిపాలనా వ్యయంలో దుబారాను అరికట్టే పేరిట ఎలాన్ మస్క్ నేతృత్వంలో ఏర్పరిచిన 'డిపార్టమెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ' వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతూ, ఆఖరుకు ఫెడరల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాలను కోత పెట్టిన నేపథ్యంలో ట్రంప్ ప్రకటించిన సుంకాల యుద్ధం అమెరికన్లకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించడానికి కాదనేది స్పష్టం అవుతున్నది. ఆర్థికంగా, వాణిజ్యపరంగా నానాటికి బలోపేతం అవుతూ అమెరికన్ ప్రపంచాధిపత్యానికి సవాలుగా మారుతున్న చైనాను దెబ్బతీసి ఒంటరిపాటు చెయ్యడమే ట్రంప్ ప్రకటించిన సుంకాల యుద్ధం వెనుక ఉన్న అసలు ఉద్దేశం. ట్రంప్ మిడిసిపాటుతో ప్రకటించిన సుంకాలు వార్తాపత్రికల పతాక శీర్షికలుగా చలామణీ అవుతుంటే చైనా తన మానాన తాను దేశ వస్తూత్పత్తి రంగాన్ని, ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా, బలీయంగా పెంపొందించుకుంటూ పోతున్నది. రోబోటిక్స్, కృత్రిమ మేధ (ఎ.ఐ), డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రంగాలలోకి పెట్టుబడులు ఆహ్వానించడం ద్వారా చైనా సంప్రదాయిక లేబర్ ఇంటెన్సివ్ వస్తూత్పత్తి విధానం నుండి పూర్తి స్థాయి యాంత్రీకరణ, హైటెక్ విధానంతో కూడిన రాత్రి కర్మాగారాల వైపునకు మళ్ళించింది. యాంత్రీకరణ విప్లవం ద్వారా చైనా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దశ, దిశలను మార్చేస్తున్న వైనాన్ని గురించి ఇప్పటికే వివిధ కథనాలు వెలువడ్డాయి. మరోవంకన వస్తూత్పత్తి రంగంలో అభివృద్ధి సాధించడానికి 'మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్, స్టార్టప్ ఇండియా'ల పేరిట మోడీ ప్రభుత్వం రకరకాల పథకాలను ప్రకటించినా ఇవి ఆచరణలో ఆశించిన ఫలితాలు సాధించడంలో విఫల నమూనాలుగా మిగిలాయి. నయా ఉదారవాద విధానాల భ్రమల నుండి బయటపడి శాస్త్ర-సాంకేతిక రంగాలలో అభివృద్ధి సాధించడానికి దీర్ఘకాలిక ప్రణాళికలను రూపొందించుకుని నిబద్ధతతో ఆచరించడం ద్వారా మాత్రమే భారతదేశం స్వావలంబన సాధించగలుగుతుందన్న తెలివిడి, స్పృహ పాలకులకు కలగనంత వరకు పరిస్థితులలో గుణాత్మక మార్పులు రావు.చైనా కారుచౌక శ్రామిక శక్తికి నెలవు అని దశాబ్దాలుగా పేరు పడింది. కానీ గత పదేళ్లగా చైనా వ్యూహాత్మకంగా అత్యున్నత స్థాయి వస్తూత్పత్తి రంగానికి కేంద్రంగా మారింది. 2015లో చైనా ప్రభుత్వం రాబోయే పదేళ్ళలో రోబోటిక్స్, కృత్రిమ మేధ తదితర పది అత్యున్నత సాంకేతిక రంగాలలో ప్రగతి సాధించి 'మేడిన్ చైనా-2025 సాధించాలని ప్రణాళిక రూపొందించుకున్నది. ఇందుకు అనుగుణంగా శాస్త్ర పరిశోధనా రంగాలలో అద్భుత ఫలితాలు సాధించడానికి అనువుగా భారీ పెట్టుబడులు పెట్టడం, తేటలికగా బ్యాంక్ రుణాలు అందేలా చూడడం వంటి చర్యలు చేపట్టింది. ఒక్క 2023వ సంవత్సరంలోనే రోబోటిక్స్ రంగంలో శాస్త్ర పరిశోధనకు 1.4 బిలియన్ డాలర్లు కేటాయించింది. అలాగే ఇందుకు తగిన సాధన సామాగ్రిని సమకూర్చుకోవడం కోసం భారీ ఎత్తున పారిశ్రామిక రుణాలు అందేలా చూసింది. ఇవాళ చైనా ప్రపంచంలోనే అత్యధిక ఫ్యాక్టరీ రోబోట్ల వినియోగదారుగా ఎదిగింది. సగటున 10,000 మంది కార్మికులకు 392 రోబోట్ల వినియోగంతో ప్రపంచ సగటు వినియోగం కన్నా మూడు రెట్లు ఆధిక్యతతో ముందున్నది. చైనాలో దేశవ్యాప్తంగా పరిశ్రమలను కృత్రిమ మేధ, రోబోటిక్స్‌తో అనుసంధానించే ప్రక్రియ యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నది. అధునాతన సెన్సార్ల ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వస్తూత్పత్తి చేస్తున్నది. తద్వారా సరసమైన ధరలకే నాణ్యమైన వస్తువులు అందించగలుగుతున్నది. అమెరికా సుంకాల విధింపును లెక్క చెయ్యకుండా ఐరోపా యూనియన్ దేశాలకు, ఇతర వర్ధమాన దేశాలకు చైనా ఉత్పత్తులు భారీగా ఎగుమతి చేయగలుగుతున్నది. జనాభాలో వయసు మళ్ళిన వారి శాతం పెరుగుతూ ఉండటం, యువతరం ఫ్యాక్టరీలలో పనుల కన్నా ఉన్నత చదువుల మీద దృష్టి కేంద్రీకరించడం మూలంగా చైనాలో దేశీయ పరిశ్రమల్లో భారీఎత్తున యాంత్రీకరణ అమలు చేయడం అనివార్యమైంది. చైనా ప్రభుత్వం దేశవ్యాప్తంగా 30 వేల 'స్మార్ట్' ఫ్యాక్టరీలను నిర్మించింది. పరిశ్రమలను డిజిటలైజ్ చేసి, కృత్రిమ మేధను అనుసంధానించడం ద్వారా ఈ అధునాతన 'స్మార్ట్' ఫ్యాక్టరీలను తీర్చిదిద్దింది. వీటికి తోడు మరో 1200 'అడ్వాన్స్‌డ్' స్థాయి ఫ్యాక్టరీలను 230 'ఎక్సలెంట్' స్థాయి ఫ్యాక్టరీలను నిర్మించడం ద్వారా వస్తూత్పత్తి రంగం ముఖచిత్రాన్నే సమూలంగా మార్చేసింది.ఈ స్మార్ట్ ఫ్యాక్టరీలు అధికోత్పత్తి సాధించడానికి వీలుగా పారిశ్రామిక ఉత్పత్తి వ్యవస్థలను 'అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్', 'డేటా ఎనలిటిక్స్'తో అనుసంధానించారు. సాంకేతిక పరిభాషలో దీనినే పారిశ్రామిక అంతర్జాలం (ఇండస్ట్రియల్ ఇంటర్నెట్) అంటారు. 5జి ప్లస్ ఇండస్ట్రియల్ ఇంటర్నెట్ల అనుసంధానం ద్వారా ప్రధాన పారిశ్రామిక వాడల్లో భారీ స్థాయి ఉత్పత్తిని సాధించే అనేకానేక పైలట్ ప్రాజెక్టులను చేపట్టింది చైనా ప్రభుత్వం. 2024లో ఈ వ్యవస్థలను ఎ.ఐ తో అనుసంధానించడం ద్వారా నాణ్యత, నిర్వహణా సామర్థ్యం మెరుగుపరచడంతోపాటు స్వయం నిర్ణయం తీసుకునే శక్తిని కూడా కల్పించారు. జాతీయ స్థాయిలో, ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) స్థాయిలో స్మార్ట్ ఫ్యాక్టరీలు, డిజిటల్ వర్క్‌షాప్‌లను ఎ.ఐ తో అమసంధానించే కార్యక్రమం పెద్దఎత్తున చేపట్టారు.చైనా ప్రభుత్వం చేపట్టిన అత్యాధునిక యాంత్రీకరణ రాత్రి కర్మాగారాలు నెలకొల్పడానికి దారితీసింది. ఈ కర్మాగారాలు మానవ జోక్యం లేకుండా పూర్తి స్థాయి కృత్రిమ మేధ, రోబోటిక్స్, అడ్వాన్స్‌డ్ సెన్సార్ల ఆధారంగా పనిచేస్తాయి. మానవ శ్రమతో ఉత్పత్తి చేపట్టడానికి రాత్రిపూట పట్టపగల్లా వెలుగునిచ్చే విద్యుత్ కాంతి, కార్మికులకు విశ్రాంతి గదులు వంటివేవీ ఈ కర్మాగారాలకు అవసరం పడవు. పగలూ, రాత్రీ అనే తేడా లేకుండా, రోజులో 24 గంటలూ ఇవి ఉత్పత్తి కొనసాగిస్తూనే ఉంటాయి. కృత్రిమ మేధలో అనుసంధానించిన మూలంగా ఈ కర్మాగారాలు మానవ సామర్థ్యానికి మించిన సామర్థ్యంతో నాణ్యతాప్రమాణాలుగల ఉత్పత్తిని సాధిస్తున్నాయి. ఈ అద్భుత ఫలితాలు చూశాక చిన్న చిన్న పరిశ్రమలు, కర్మాగారాలలో కూడా సంక్లిష్టమైన వనులకు కృత్రిమ మేధలో పని చేసే రోబోట్లను వినియోగించడం మొదలుపెట్టారు. పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యాలను, అంక గణితాన్ని మౌలికంగా మార్చివేయడానికి ఈ యాంత్రీకరణ ఎంతగానో తోడ్పడింది. ఇవాళ చైనా పరిశ్రమల్లో వినియోగిస్తున్న రోబోట్లను అమెరికా రూపొందించుకోవాలంచే రెండింతలు ఖర్చు చెయ్యాల్సి వస్తుంది. చైనాలో విడిభాగాల ఉత్పత్తి కర్మాగారాలు, సరఫరా వ్యవస్థలు అందుబాటులో ఉండటం బాగా కలిసి వచ్చింది. గేర్లు, అయస్కాంతాల తయారీ తయారీలో 90 శాతం ప్రపంచోత్పత్తి, బ్యాటరీ సెల్‌ల తయారీలో 80 శాతం ప్రపంచోత్పత్తి కలిగిఉన్న చైనా తన ఆధిక్యతను చాటుకుంటున్నది. అరుదైన భూ ఖనిజాలు, కీలకమైన ఖనిజ లవణాల నిక్షేపాలు, వాటిని శుద్ధి చేయడం మీద చైనా ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉన్న కారణంగా-ఈ రంగంలో చైనా ప్రపంచాధిపత్యం నడుస్తుంది. అలాగే సరఫరా వ్యవస్థల మీద చైనా సాధించిన పట్టు, ప్రగతిల కారణంగా వస్తూత్పత్తి రంగంలో ఏ దేశం కూడా చైనాతో వీటికి రాగలిగే పరిస్థితుల్లో లేదు.సంప్రదాయ పారిశ్రామిక రోబోట్ల తయారీలో పాటు చైనా సాధారణ అవసరాల కోసం తగిన హ్యూమనాయిడ్ రోబోట్ల తయారీ రంగంలో కూడా పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నది. యూని ట్రీ, యూనిటెక్ వంటి స్టార్టప్ కంపెనీలు ఇప్పటికే ఈ రోబోట్లను సరసమైన ధరలకు మార్కెట్‌లో అందు బాటులోకి వచ్చేలా చేశాయి. 2025 చివరి నాటికి భారీ ఎత్తున ఉత్పత్తి సాధించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి. కృత్రిమ మేధలో మంచి నేర్పరితనం, నైపుణ్యాల అభివృద్ధి కోసం సాగే పరిశోధనల రంగంలో చైనా ప్రభుత్వం భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టింది. అదే పశ్చిమ దేశాల, ముఖ్యంగా అమెరికన్ కార్పొరేట్ కంపెనీల విషయానికి వస్తే తరువాత తరం 'రోబోటిక్స్' పరిశోధనా రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి వెనుకాడుతున్నాయి. అమెరికన్ సాంకేతిక రంగం వాస్తవ ప్రపంచంలో సత్వరంగా 'సూపర్' లాభాలు సంపాదించడం మీద పెట్టే శ్రద్ధలో అర వంతు కూడా ఉత్పత్తి రంగంలో ప్రగతి సాధించడానికి అనువుగా పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా లేవు.